



అంబరాన్నంటిన బతుకమ్మ సంబురం

సాక్షి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు | పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు | విజేతలకు బహుమతుల ప్రదానం

సాక్షి మీడియా, కాసాని కృష్ణజగదాంబ చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో గురువారం బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లిలోని సాయినగర్ బస్టాప్ వద్ద సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి వరకు కొనసాగిన వేడుకల్లో మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో బతుకమ్మలతో సందడి చేశారు. ఈ వేడుకల్లో మొదటి బహుమతిని నాగరాణి, ద్వితీయ సరిత, తృతీయ నిర్మల గెలుచుకోగా.. వారికి కార్పొరేటర్ కాసాని శిరీష, సీనియర్ నాయకుడు కాసాని వీరేష్‌లు బహుమతులు అందజేశారు. – నిజాంపేట్



అందరినీ మమేకం చేయడం సంతోషాన్ని ఇచ్చింది..

తెలంగాణ సాంప్రదాయం, సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ వేడుకలను సాక్షి ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయం, పూల పండుగకు సాక్షి యాజమాన్యం ప్రాధాన్యతనిస్తూ.. స్థానిక మహిళలు, యువతులను మమేకం చేయడం సంతోషానిచ్చింది. సాక్షి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. – కాసాని శిరీష, కార్పొరేటర్ బాచుపల్లి


మొదటి బహుమతిని అందుకుంటున్న నాగరాణి


సరితకు ద్వితీయ బహుమతి ప్రదానం చేస్తున్న కార్పొరేటర్


వీరేష్ చేతుల మీదుగా తృతీయ బహుమతి అందుకున్న నిర్మల


బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కాసాని శిరీష, కాసాని వీరేష్ దంపతులు


నిజాంపేట్‌లో బతుకమ్మతో మేయర్ నీలాగోపాల్‌రెడ్డి


బతుకమ్మ ఆడుతున్న యువత, చిన్నారులు

రతన్ టాటాకు ఘన నివాళి


రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేస్తున్న రవీందర్ ముదిరాజ్..


ప్రగతినగర్ శివాజీచౌక్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు

నిజాంపేట్: భారతదేశం గర్వించదగ్గ గొప్ప పారిశ్రామికవేత్త, మానవతావాది రతన్ టాటా అని బీజేపీ ప్రగతినగర్ అధ్యక్షుడు నరేంద్ర చౌదరి అన్నారు. ప్రగతి నగర్ శివాజీచౌక్‌లో బీజేపీ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ ప్రగతినగర్ అధ్యక్షుడు నరంద్రచౌదరి, నాయకులు గజ్జెల్లి సంతోష్ కుమార్, డాక్టర్ ఎం ఆర్ఎస్ రాజు, శ్రీధర్ రెడ్డి, అశోక్, పుణ్యమూర్తి, కార్తీక్, అనిరుద్ర, అర్జున్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

సూరారం చౌరస్తాలో..

సుభాష్‌నగర్: సూరారంలో చౌరస్తాలో రతన్‌టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన సగం ఆదాయం పేద, మధ్యతరగతి ఖర్చు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షకుడు రవీందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఆడుకోవడానికి వెళ్లి.. బాలుడి అదృశ్యం



బాలానగర్: ఆడుకోవటానికి బయటకు వెళ్లిన ఓ బాలుడు తిరిగి ఇంటికి రాలేదు. ఈ ఘటన బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం జరిగింది. సీఐ నరసింహారాజు వివరాల ప్రకారం.. జడల శ్రీలక్ష్మి తన కుమారుడు నూతన్ (10)తో కలిసి గిరి నగర్‌లో నివాసం ఉంటున్నది. గురువారం ఉదయం 9 గంటల సమయంలో సమీపంలోని దుర్గామాత గుడి దగ్గర ఆడుకోవడానికి వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అతడి మానసిక స్థితి బాగలేదు. తెలుగు, హిందీ మాట్లాడతాడని ఆమె తెలిపింది. తల్లి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



నిజాంపేట్లోని నల్ల పోచమ్మ ఆలయంలో దేవీ శరన్నరాత్రోత్సవాల్లో భాగంగా ఘనంగా దుర్గాదేవి అలంకరణ, కుమారి దేవి పూజలు భక్తి శ్రద్ధలతో జరిగాయి. ఐశ్వర్యంబిక తపోవనం త్రిశక్తి పీఠం పూజ్య గురుదేవులు శ్రీ శ్రీ శ్యక్తానంద గిరి స్వామి వారి ఆధ్వర్యంలో గురువారం దుర్గాదేవి, కుమారి దేవి పూజ కార్యక్రమాలు జరిగాయి. దుర్గాదేవి రూపంలో బాలికను అద్భుతంగా అలకరించి అమ్మవారిని పూజించారు. కుంకుమార్చన, దశ మహా విద్యలు హోమం, వస్త్ర పూజ నిర్వహించారు. – సాక్షి, సిటీబ్యూరో

రెండు రోజుల్లో వస్తున్నా...

అనుకున్న పనులను పూర్తి చేద్దాం!

- భూ కబ్జాదారులకు ఫోన్ చేసి చెబుతున్న ఓ రెవెన్యూ ఉద్యోగి
- బదిలీ కోసం విశ్వప్రయత్నాలు
- దుండిగల్‌లో చర్చగా మారిన వైనం
- గతంలో విధుల్లో అలసత్వం వల్ల కలెక్టర్ కార్యాలయానికి అటాచ్



కుత్బుల్లాపూర్ : రెండు రోజుల్లో బదిలీపై వస్తున్నా.. తర్వాత గతంలో మనం అనుకున్న పనులను పూర్తి చేద్దాం... అంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పని చేసే ఓ రెవెన్యూ ఉద్యోగి భూ కబ్జాదారులకు ఫోన్ చేసి చెప్పడం దుండిగల్ మండల పరిధిలో చర్చగా మారింది. సాధారణంగా బదిలీలు జరుగుతున్నప్పుడు తమకు ఫలానా చోట కావాలని అధికారులు కోరుకోవడం సహజం. కానీ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పనిచేసే ఓ సీనియర్ అసిస్టెంట్ (ఆర్ఐ) దుండిగల్ మండలానికి రావడానికి స్థానిక ప్రజాప్రతినిధితో కలెక్టర్ స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చినట్లు వినిపిస్తోంది. గతంలో ఇదే మండలంలో పని చేసి బదిలీపై వెళ్లి ఘట్‌కేసర్, కీసర, అల్వాల్ తదితర మండలాల్లో సరిగ్గా పని చేయకపోవడంతో ఉన్నతాధికారులు అతడిని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అటాచ్ చేశారు. విధుల్లో ఉండగా చెప్పా పెట్టకుండా వెళ్లిపోవడం.. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసి నెలల తరబడి డ్యూటీకి డుమ్మా కొట్టడం ఇతని నైజంగా మారింది. దీంతో ఉన్నతాధికారులు అతడిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ రిపోర్టు కూడా ఇచ్చారు. ఈ క్రమంలో అతడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకుండా రాజకీయ ఒత్తిళ్లు తీసుకొచ్చినట్లు చర్చ జరిగింది. తాజాగా కలెక్టరేట్ కార్యాలయం వేదికగా దుండిగల్ మండలానికి రావడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నాడు. స్థానికంగా ఉండే భూకబ్జాదారులతో గతంలో మండల పరిధిలోని అనేక ప్రభుత్వ స్థలాలు కబ్జా చేయించడంలో ఇతను సిద్ధహస్తుడు అని తేలింది. దీంతో తిరిగి తాను రెండు రోజుల్లో బదిలీపై మండలానికి వస్తున్నానని.. 'గతంలో ఉన్న మన టీం సభ్యులతో కూర్చొని మాట్లాడుదామని' ఫోన్‌లో సదరు అధికారి మాట్లాడినట్లు ప్రచారం జరుగుతుంది. ఒకవైపు హైడ్రా ప్రభుత్వ స్థలాలను కాపాడుకునే దిశగా అడుగులు వేస్తుంటే.. మరోవైపు రెవెన్యూ అధికారి భూకబ్జాదారులకు ఫోన్ చేయడం ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారిందనే చెప్పుకోవచ్చు. భూకబ్జాదారులకు ఫోన్ చేసిన సదరు అధికారిపై పూర్తిస్థాయి విచారణ చేసి చర్యలు తీసుకుంటారా...! లేదా గతంలో వదిలేసిన మాదిరిగానే ఇప్పుడు కూడా వదిలేస్తారా వేచి చూడాల్సిందే.

దుర్గాదేవీ నమోస్తుతే

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవారు మహిషాసురమర్ధిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, అన్నదానాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి దర్శించుకున్నారు. – కుత్బుల్లాపూర్ జోన్ బృందం


మైసమ్మనగర్ జైదుర్గామాత అసోసియేషన్‌లో ఎంపీ ఈటల


గాజులరామారంలో కూన రవీందర్‌గౌడ్, రాఘువేంద్రగౌడ్ దంపతులు


రాజీవ్‌గాంధీనగర్‌లో కార్మికనేత మదన్‌గౌడ్


పేట్‌బషీరాబాద్ కట్టమైసమ్మ ఆలయంలో హోమం..



దుర్గాదేవి సేవలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు


దుర్గాదేవి సన్నిధానంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా విజయవాడలోని ఇంద్రకిలాద్రి శ్రీ కనకదుర్గ అమ్మవారిని ఎమెల్సీ శంభీపూర్ రాజు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వదించారు. ఆయన వెంట బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్‌రెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, పోలీస్ గోవింద్‌రెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీకి సన్మానం


నూతన కమిటీ సభ్యులను సన్మానిస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

కుత్బుల్లాపూర్: మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ, సహకార శాఖ మార్కెట్ యార్డు నూతనంగా ఎన్నికైన కమిటీని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మత్‌రెడ్డి గురువారం అభినందించారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పాలకృష్ణ, సంజీవ రెడ్డి, రజాక్, ముక్కు రామారావు, బాల నర్సింహులు, వెంకట్ రెడ్డి, యూసఫ్, మల్లేష్, నర్సింహులు, భాను చందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నియామకం


అశోక్‌ను అభినందిస్తున్న సిబ్బంది

చింతల్: కుత్బుల్లాపూర్ వాటర్ వర్క్స్ అదనపు జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న అశోక్ గురువారం నుంచి పూర్తిస్థాయి జనరల్ మేనేజర్‌గా నియమితులయ్యారు. గతంలో ఇక్కడ పనిచేసిన శ్రీధర్‌రెడ్డి జనవరి 3న పదవీ విరమణ పొందడంతో డివిజన్ 13 ఏఎస్‌రావునగర్ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న అశోక్ కుత్బుల్లాపూర్‌కు అదనపు జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. కాగా సైనిక్‌పురికి సునీల్ జనరల్ మేనేజర్‌గా రాగా కుత్బుల్లాపూర్‌కు అదనపు బాధ్యతలు చేపడుతున్న అశోక్ పూర్తిస్థాయిలో జనరల్ మేనేజర్‌గా నియమింపబడ్డారు. దీంతో గురువారం అధికారులు సిబ్బంది జీఎం అశోక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కబ్జాలపై చర్యలు తీసుకోండి


బహదూర్‌పల్లిలో నిర్మాణాలు చేపడుతున్న దృశ్యం

సుభాష్‌నగర్: దుండిగల్ మున్సిపల్ బహదూర్‌పల్లిలోని సర్వేనంబర్ 238 ప్రభుత్వ స్థలం కబ్జాల పరంపర కొనసాగుతోంది. గతంలో కొంతమందికి ప్రభుత్వం పట్టాలు ఇవ్వగా.. ఇదే అదునుగా కబ్జాదారులు పదుల సంఖ్యల్లో గదులను నిర్మించారు. గురువారం కొంతమంది చేపట్టగా.. రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి కబ్జాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అమ్మవారికి వెండి తొడుగులు విరాళం

ఓల్డ్‌బోయిన్‌పల్లి: డివిజన్‌లోని మానస సరోవర్ హైట్స్ దగ్గర ఉన్న నల్లపోచమ్మ ఆలయంలో మధుసూదన్ గౌడ్ కుటుంబ సభ్యులు అమ్మవారికి గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చేయించిన వెండి చేతులను అమ్మవారికి అలంకరింపజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు శ్రీనివాస్‌గౌడ్, పట్నం వెంకటేశ్‌గౌడ్, పట్నం వినయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీడం పార్కు పనుల పరిశీలన

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని న్యూ బాలాజీ నగర్‌లో ఫ్రీడం ఆయిల్ సంస్థ వారిచే అభివృద్ధి చేయబడిన ఫ్రీడం పార్కు పనులను గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఫ్రీడం ఆయిల్ సంస్థ డైరెక్టర్ చంద్ర శేఖర్ రెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అధికారులు డీఈ శ్రీదేవి, ఏఈ శ్రీనివాస్, ఎస్ఎస్ కార్తిక్, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ బాబూరావు, డా. వెంకట్‌రావు, అంజిరెడ్డి, బండి ప్రభు, సుభాష్‌గౌడ్, రవీందర్‌రెడ్డి, ఆరోగ్య రెడ్డి, రమణ, తిమ్మారెడ్డి, బొట్టు విష్ణు, ఉదయ్ పాల్గొన్నారు.



సుచిత్ర నుంచి కొంపల్లికి వెళ్లే రోడ్డులో గురువారం సాయంత్రం రైల్వే ట్రాక్ వద్ద ఆటో టాటా ఏసీ రోడ్డుపై నిలిచిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ ఏర్పడింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నవీన్ గుర్తించి ఒక్కడే ఆటోను నెడుతూ ఆటో డ్రైవర్‌కు సహకరించే క్రమంలో గమనించిన తోటి వాహనదారులు ఆయనతో చేతులు కలిపి ట్రాఫిక్ ఇబ్బంది కలిగించిన ఆటోను పక్కకు తప్పించారు. దీంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది. ట్రాఫిక్ కానిస్టేబుల్ నవీన్ పనితీరుపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. – కుత్బుల్లాపూర్